ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
బుధవారం 8 మే 2024



- అన్నమయ్య గడ్డపై ఉన్న ప్రజలు ఎంతో అనుభవజ్ఞులు..
- రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తాం..
- అన్నమయ్య ప్రాజెక్టును కట్టిస్తాం..
- మెడికల్ కళాశాలను తెప్పిస్తాం..
- ఆంధ్రజ్యోతితో రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

వైసీపీ విధ్వంసాలే మాకు విజయ సోపానాలు



రాజంపేట, మే 7: చూడ చక్కని రూపం.. ఉట్టిపడుతున్న తెలుగుతనం. అన్నింటికీ మించి అణువణువునా సాదాసీదా జీవన విధానం. మాటలకన్నా చేతల్లో తన పనితనాన్ని చూపించడం.. ఎంతో నిరాడంబర నాయకత్వ లక్షణాలు కలిగిన సుగవాసి బాలసుబ్రమణ్యం గురించి ఎంత చెప్పినా తక్కువే.. ఆయనను రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలరోజుల కిందట టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం ఎవ్వరూ ఊహించని పరిణామం. ఈ తక్కువ సమయంలో తమ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాలను పాటిస్తూ వెనువెంటనే ఎన్నికల కదనరంగంలోకి దూకారు. ఒక్క నిమిషం కూడా సమయాన్ని వృథా చేయకుండా నేతలతో ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతూ ప్రచారాల్లో ముందుకు సాగుతూ కంటి మీద కునుకు లేకుండా అవిశ్రాంతంగా జన జీవన స్రవంతిలో తిరుగుతున్నారు. ఎక్కడ చూసినా ఆయనకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. రేయింబవళ్లు ఆరు మండలాలతో పాటు రాజంపేట పట్టణంలో సుడిగాలి పర్యటన చేస్తూ కాసింత ఓపిక చేసుకుని ఎన్నికల గడువు ముంచుకొస్తున్న సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో అనేక విషయాలను ముచ్చటించారు.

ఆంధ్రజ్యోతి : ఇంత తక్కువ సమయంలో ఒక నెలరోజుల్లోపలే నియోజకవర్గమంతా ఎలా ప్రచారం చేయగలిగారు.? మీకు ప్రచారాల్లో కలుగుతున్న ఇబ్బందులేమి.? అంగబలం, అర్థబలం అన్నింటికీ మించి అధికార దర్పంతో పాటు విధ్వంసకర పరిపాలన చేస్తున్న వైసీపీని ఎలా ఢీకొట్టగలుగుతారు.? ఒక వైపు అధికారం, మరో వైపు రూ.కోట్లు కుమ్మరించే నాయకత్వం, మరోవైపు రెండవ ముఖ్యమంత్రిగా పేరెన్నికగన్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఆర్థిక కుబేరుడైన మేడా రఘునాథరెడ్డిని, ఎంతో అనుభవజ్ఞుడైన జడ్పీ చైర్మన్, వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని ఎలా ఢీకొట్టగలిగి విజయం సాధిస్తారు.? అన్న ప్రశ్నలపై సుగవాసి బాలసుబ్రమణ్యం తనదైన శైలిలో ముక్కుసూటిగా చెప్పిన సమాధానాలు ఓటర్లను ఎంతో ఆకర్షించేవిగా ఉన్నాయి.

సమాధానాలు

ఆయన మాటల్లో..

- ప్రజలు ఎంతో అనుభవజ్ఞులు.. విజ్ఞులు. ప్రధానంగా ఈ రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో రాజంపేట ప్రాంతాన్ని సర్వనాశనం చేసిన అపకీర్తి వైసీపీ నేతలు మూటగట్టుకుని ఉన్నారు. అక్షర జ్ఞానం లేని వారికి కూడా రాజంపేట ప్రాంతంలో వైసీపీ నేతలు చేసిన దురాగతాలను ఎవ్వరూ మర్చిపోరు. భూదందాలు, దాడులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, బెదిరింపులు, ఇసుక దోపిడీలు ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. అన్నింటికీ మించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే ఎంతో కీర్తి గడించిన రాజంపేటను జిల్లా కేంద్రం చేయకపోవడం, ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్టును తెంచేసి అనేక మందిని పొట్టనపెట్టుకోవడం, మెడికల్ కళాశాలను తేకపోవడం, రాజంపేటలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేయకపోవడం లాంటివి ఎన్నో. చదువుకున్న వారి నుంచి అక్షరజ్ఞానం లేని వారికి కూడా టక్కున వైసీపీ నేతల దురాగతాలను చెబుతారు. రాజంపేటకు వైసీపీ చేసిన ద్రోహాలు తెలిసిన వారు ఒక్కరు కూడా వారికి ఓటు వెయ్యరు.. వెయ్యబోరు. ప్రజల్లో ఒక్క అణువంత కూడా వైసీపీకి స్థానం లేకుండా చేసుకున్నారు. వారికి ప్రజా సేవ చేయాలని అధికారమిస్తే ప్రజాకంటకులుగా మారి ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేశారు. వారి వినాశ విధానాలే మాకు మొట్టమొదటి విజయానికి సోపానాలు.. వారి వైఫల్యాలే నన్ను సులభంగా గెలిపిస్తాయి.
- మీరన్నట్లు వారికి వందిమాగధులు, హంగు ఆర్భాటాలు, అధికార దర్పాలు అన్నీ ఉండవచ్చు గాక.. మేము హంగు ఆర్భాటాలకు, అపద్ధపు మాటలకు దూరం. ప్రజల్లో ఎంతో మార్పు వస్తుంది. ఒకనాడు పేదరికం ఎంతో ఉండేది. నేడు ఆ పరిస్థితి మారింది. ఎవరికి వారుగా ఆత్మగౌరవంతో బతుకుతున్నారు. వారు ఎంత విర్రవీగితే ప్రజలు వారిని అంత అణగదొక్కడానికి ఈనెల 13వ తేదీ ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నారు. ఈ జనరేషన్‌లో ఒకరికి భయపడేది కాదు.. మంచిని గ్రహిస్తుంది, చెడును విసిరిపారేస్తుంది.. యువకులు ఎంతో ఉత్సాహంగా ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతున్నారు. వైసీపీ అధికారదర్పం ఏమాత్రం పని చేయదు. విజయం మంచివైపు ఉంది.. వైసీపీ వారికి రోజులు దగ్గరపడ్డాయి..
- వారు ప్రచారాల్లో వందల వాహనాల్లో వెళ్లవచ్చు.. వేల మందికి కోట్ల రూపాయలు పైసలివ్వచ్చు గాక.. పీకలదాకా తాపించవచ్చు. అయితే అది వారికి ఓట్ బ్యాంక్ అవుతుందనుకోవడం వారి అవివేకం. ఇదంతా మా సొమ్మే అని ప్రజలకు తెలుసు. ఈ ఐదేళ్లలో వైసీపీ నేతలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి రాజంపేట నేతల వరకు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలను అప్పనంగా సంపాదించిన సంగతి ప్రతి ఒక్కరికీ తెలుసు. ఈరోజు తాత్కాలికంగా ఇచ్చిన తాయిలాలతో ఎవ్వరూ తలొగ్గరు. వారికి ఎవ్వరూ భయపడరు. పన్నుల రూపేణా, నిత్యావసర ధరల పెంపు రూపేణా, ఉప్పు నుంచి పప్పు వరకు అన్ని రేట్లు పెంచేశారు. ఒకటా రెండా చెప్పుకుంటూ పోతే ఎన్నో.. వారి ఆగడాలకు, దురాగతాలు ఈనెల 13వ తేదీతో ముగుస్తాయి.
- నాకు నెల సమయం ఇచ్చి టికెట్టు ఇచ్చినప్పుడు కొంత ఆలోచించాను. అయితే ఈ దేశంలోనే ఎంతో అనుభవజ్ఞుడైన మా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకుని ఉంటారన్నది నాకు తెలుసు. నేను రావడంతోనే నియోజకవర్గ పొలిమేరలలోనే వేలాది మంది కార్యకర్తలు ఎంతో ఆత్మీయతానురాగాలతో నన్ను స్వాగతించి ప్రచారాలకు తీసుకెళ్లారు. ఈనెల రోజుల్లో నేను ఎక్కడికి వెళ్లినా స్వచ్ఛందంగా ప్రజలు వస్తున్నారు. నేను మీరు చెప్పినట్లు ఒక వాహనంలో ఒకడినే వెళ్లినా వేలమంది మహిళలు, పురుషులు, యువకులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, జనసైనికులు, బీజేపీ నాయకులు, వీర మహిళలు వారికి వారే ముందుకు వచ్చి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. మా వద్ద హంగు ఆర్భాటాలుండవు. మీరెక్కడైనా కనుక్కోండి రాజంపేటలో మేము ఎటువంటి ఆర్భాటాలు లేకుండా ప్రచారం చేస్తున్నాం. ప్రజలు స్వచ్ఛందంగా వారికి వారే గ్రామాల్లో ప్రచారాలు చేస్తున్నారు. ప్రజల నాడి పూర్తిగా మారిపోయింది. కూటమి నేతల వైపు జనాల మనస్సు పరుగెడుతోంది. ఇదే నాకు కొండంత బలం.



- నేను ప్రధానంగా ఎంతో నిబ్బరంగా గెలుపొందుతానన్న ధీమాతో ఉన్నానంటే మా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, ఈ దేశంలోనే ఆదర్శప్రధాన మంత్రి బీజేపీ నాయకత్వం ఈ ఎన్డీఏ కూటమి బలం నాకు పెద్ద శ్రీరామరక్ష. టీడీపీ కూటమి మేనిఫెస్టో చూస్తే ఎవ్వరైనా టక్కున టీడీపీకి, జనసేన, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయాల్సిందే.. ఇది అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది. మెగా డీఎస్సీపై తొలిసంతకం, వృద్ధాప్య పింఛన్‌ను రూ.4 వేలకు పెంచడం, దివ్యాంగులకు 6 వేలు పెంచడం, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం, నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం, నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడం, తల్లివందనం కింద ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ.15 వేలు ఇవ్వడం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇవ్వడం, వలంటీర్లకు ఏకంగా రూ.10 వేల రూపాయలు గౌరవవేతనం పెంచడం, ఉచిత ఇసుకను ఇవ్వడం, అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించడం, భూహక్కు చట్టం రద్దు చేయడం, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్‌లు, బీసీ రక్షణ చట్టం, చేనేతకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్లు, పేదలకు 2 సెంట్ల స్థలం ఇవ్వడం, పెళ్లి కానుకగా లక్ష రూపాయలు ఇవ్వడం, విదేశీ విద్యా పథకాన్ని కొనసాగించడం, పండుగ కానుకలు ఇవ్వడం ఇవన్నీ చూస్తే మా కూటమికి తప్ప ఇతరులకు ఎవ్వరికీ ప్రజలు ఓటు వేయరు.
- రాజంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ ఓటర్లు ఉన్నారు. మా కుటుంబం 40 ఏళ్లగా బీసీలను నమ్ముకుని రాజకీయాలు చేస్తున్నాం. వారు మాకు తల్లిదండ్రులులాంటివారు. వారినందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్నాం. నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో కలుపుకుని ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నాం. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అన్ని గ్రామాల్లో, అన్ని పల్లెల్లో, వార్డుల్లో ప్రచారాన్ని పూర్తి చేశాం.. ప్రజలే స్వచ్ఛందంగా వారికి వారే ప్రచారాలు చేసుకుని తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించారు.
- నన్ను మాటిమాటికి నాన్ లోకల్ అనే వైసీపీ నాయకులకు ఒక్కటే చెబుతున్నా.. వారు ఇక్కడే పుట్టి.. పెరిగి కోట్లకు పడగలెత్తి ఉన్నత పదవుల పొందింది ఇక్కడి ప్రజల వల్లే కదా.. ఇటువంటి ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టే వీరు రాజంపేటను ఎందుకు జిల్లా కేంద్రం చేసుకోలేకపోయారు.. మీ ఇసుక దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు ఎందుకు తెంచారు.? ఇక్కడికి మంజూరైన మెడికల్ కళాశాల ఇతర ప్రాంతాలకు తరలిపోతుంటే ఎందుకు చూస్తూ గమ్మునున్నారు.. చెప్పుకోవడానికి కూడా నీతుండాలి. నేను నెలరోజుల క్రిందట ఇక్కడికి వచ్చాను. ఇక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా జిల్లా కేంద్రం చేసి తీరుతానని ప్రతినబూనాను. మా అధినేత నారా చంద్రబాబునాయుడుతోనూ, ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తోనూ మాట్లాడి ఒప్పించాను. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కేంద్రం చేయిస్తానని ప్రజల ముంగిటే వారిచేత ప్రకటింపచేసుకున్నాను. అన్నమయ్య ప్రాజెక్టును వెనువెంటనే పునర్ నిర్మిస్తామని, మెడికల్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయిస్తామని, రాజంపేట పట్టణ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేస్తామని పెద్దలు ప్రకటించారు. ఇది నేను నెలరోజుల్లో సాధించిన విజయం. ప్రజలకు నేను లోకలా.. వారు లోకలా అన్నది స్పష్టం కాలేదా... పక్కాగా ఇక్కడ నేనే లోకల్... ఇక్కడే ఇల్లు కట్టుకుంటా, జిల్లా కేంద్రం చేసి అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మించి, మెడికల్ కళాశాలను తెప్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఆదర్శ ప్రజాప్రతినిధిగా ముందుకు సాగుతా.. విజ్ఞులైన ప్రజలు నన్ను ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ఆశిస్తున్నా..

ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేయాలి

- భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయండి
- జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాంమోహన్ మిశ్రా

రాయచోటి (కలెక్టరేట్), మే 7: ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించాలని, సమర్థవంతంగా పనిచేస్తూ భద్రతా నిఘా చర్యలను మరింత పటిష్టం చేస్తూ నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాంమోహన్‌మిశ్రా తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్ ఆధ్వర్యంలో జిల్లాకు స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌గా పనిచేసిన రాంమోహన్ మిశ్రా అధ్యక్షతన జిల్లాకు చెందిన అబ్జర్వర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాలు, నిబంధనల మేరకు వివిధ అంశాల్లో జిల్లాలో చేపట్టిన ఎన్నికల సన్నద్ధత, తీసుకున్న చర్యలు, అమలు ప్రక్రియ, భద్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్, ఎస్పీ కృష్ణారావు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు. అనంతరం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, పారదర్శక విధానంలో ఫ్రెండ్లీ నేచర్‌తో జిల్లాలో ఎన్నికలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సీజ్ చేసిన నగదు, వస్తువుల విడుదలలో జాప్యం లేకుండా, సామాన్యులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఒక పార్లమెంటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 14,26,834 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల కోసం 1126 లొకేషన్స్‌లో 1609 పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. మూడు నియోజకవర్గాల్లో పూర్తిగా, మిగిలిన నియోజకవర్గాల్లో 50 శాతం పైగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకుని ఎఫ్ఐఆర్ ఫైల్ కాని నగదు, వస్తువులను సులభతరంగా విడుదల చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన సీజర్స్ పరిష్కార కమిటీ ద్వారా తక్షణమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో సజావుగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజంపేట పార్లమెంట్ పోలీసు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు దిల్ నవాజ్ అహ్మద్, రవీంద్రకుమార్, నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్లు, ఓం ప్రకాశ్ బంకర్, కవితెస్ మన్నీకేరి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు వైభవ్ శుక్ల ఎస్‌జీ మూన్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌వో సత్యనారాయణ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాంమోహన్ మిశ్రా

మూడోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతం



పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఉద్యోగులు

రాయచోటి టౌన్, మే 7: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మంగళవారం మూడో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లెలతో పాటు ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి ఇక్కడ ఉద్యోగం చేస్తున్న వారి సౌకర్యం కోసం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మొత్తం 1112 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా 17,471 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గానూ మొదటి రోజు 5వ తేదీ ఆదివారం 10,245 మంది, రెండోరోజు 6వ తేదీ సోమవారం 4052 మంది, మూడోరోజు 7వ రోజు మంగళవారం 1112 మంది చొప్పున ఇప్పటి వరకు 15,409 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లా వ్యాప్తంగా 88.20 ఓటింగ్ ప్రక్రియ నమోదైంది. ఇంకా ఈనెల 8వ తేదీ బుధవారం ఒకరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ తెలియజేశారు.

నేడు కలికిరికి ప్రధాని నరేంద్ర మోదీ రాక

- కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం
- 'ప్రజాగళం' పేరిట భారీ బహిరంగ సభ
- హాజరు కానున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరి
- భద్రతా వలయంలో కలికిరి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి తదితరులు

రాయచోటి, మే 7 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంటున్న దశలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం అన్నమయ్య జిల్లా కలికిరికి రానున్నారు. ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమే లక్ష్యంగా కూటమిగా ఏర్పడి ఎన్నికలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి తరఫున బీజేపీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రాజంపేట పార్లమెంటుకు పోటీ చేస్తున్నారు. ఆయన గెలుపు కోసం కూటమి తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ వస్తున్నారు. ప్రజాగళం పేరిట జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు నరేంద్రమోదీతో పాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తదితరులు హాజరవుతున్నారు. బుధవారం సాయంత్రం 3.45 నిమిషాలకు నరేంద్ర మోదీ సభా స్థలికి చేరుకుంటారు. సాయంత్రం 4.45 నిమిషాలకు అక్కడి నుంచి బయలుదేరి వెళతారు. కలికిరి పట్టణం సమీపంలోని నగరిపల్లె సీఆర్‌పీఎఫ్ ప్రధాన ద్వారం వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని హోదాలో నరేంద్రమోదీ తొలిసారి జిల్లాకు వస్తుండడం విశేషం.

సభ కోసం భారీ ఏర్పాట్లు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటున్న ఈ సభను విజయవంతం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఈ సభకు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి లక్ష మంది పైనే హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. 25 ఎకరాల స్థలంలో జర్మన్ షెడ్‌లు వేసి వేదికను ఏర్పాటు చేశారు. దీంతో పాటు సభలో పాల్గొన్న నాయకుల ప్రసంగాలు వినేందుకు అనువుగా.. మరో పది ఎకరాలలో చుట్టూ ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. సభా ఏర్పాట్లను మంగళవారం కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ప్రధాని సభ పర్యవేక్షకులు కర్ణాటక రాష్ట్ర ఎంఎల్‌సీ పీసీ మోహన్, బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, ప్రధాని సభ కో-ఆర్డినేటర్లు కోలా ఆనంద్, పొత్తూరి శ్రీకాంత్ పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాటు వంటి విషయాలపై పోలీసు అధికారులతో చర్చించారు.

పటిష్ట భద్రత

గతంలో చిలకలూరిపేటలో జరిగిన ప్రధానమంత్రి తొలిసభలో పలు అపశ్రుతులు దొర్లాయి. స్థానిక పోలీసులు భద్రతా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని సభ తర్వాత పలువురు పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనల నేపథ్యంలో కలికిరిలో అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. కర్నూలు రేంజి డీఐజీ విజయరావు నాలుగు రోజులుగా ఇక్కడే మకాం వేసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఎస్పీజీ అధికారులు అజయ్‌సింగ్, కృష్ణప్రసాద్ యాదవ్ ఎప్పటికప్పుడు కింది స్థాయి అధికారులకు సూచనలిస్తున్నారు. ప్రధాని సభ భద్రత కోసం 15 మంది ఎస్పీలు, 20 మంది అడిషనల్ ఎస్పీలు, 50 మంది డీఎస్పీలు, 100 మంది సీఐలతో పాటు 3 వేల మంది సిబ్బందిని నియమించారు. తెలంగాణా రాష్ట్రం వరంగల్‌లో జరిగే సభ అనంతరం మోదీ నేరుగా హైదరాబాదు చేరుకుంటారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి మధ్యాహ్నం 1.50 గంటలకు ఎయిర్‌ఫోర్సు విమానంలో బయలుదేరి 2.55 గంటలకు రేణిగుంటకు చేరుకుంటారు. ఎంఐ-17 హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి 3.35 గంటలకు కలికిరికి చేరుకుంటారు. అక్కడి నుంచి స్థభాస్థలికి చేరుకుని 4.45 వరకు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత హెలికాప్టర్‌లో తిరుపతికి బయలుదేరి వెళతారు.

కలికిరిలో ప్రధానమంత్రుల రెండో సభ

- అప్పుడు ఇందిరాగాంధీ.. ఇప్పుడు మోదీ



అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో నల్లారి అమరనాథరెడ్డి (ఫైల్)

కలికిరి, మే 7: బుధవారం కలికిరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడం కోసం రానున్నారు. రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్వగ్రామం నగరిపల్లె సమీపంలోనే ఈ సభ ఏర్పాటు కావడం విశేషం. కాగా గతంలో ఒకసారి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బహిరంగసభ కూడా నగరిపల్లె సమీపంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగింది. 1982లో దివంగత మాజీ మంత్రి, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి తండ్రి అమరనాథ రెడ్డి హయాంలో ఈ సభ జరిగింది. పెద్ద ఎత్తున ప్రజలు హాజరైన సభగా ఇది అప్పట్లో జిల్లాలో రికార్డు సృష్టించింది. ప్రస్తుత మోదీ సభ ఎన్నికల ప్రచారానికి సంబంధించినది కాగా అప్పటి ఇందిరాగాంధీ సభ జిల్లాలో నెలకొన్న కరువు నేపథ్యంలో జరిగింది. 40 ఏళ్లలో ఇద్దరు ప్రధానులు కలికిరిలో బహిరంగ సభలు పెట్టడం విశేషంగా చెబుతున్నారు.

చరిత్ర తిరగరాస్తాం..


ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న సద్దాం బృందం

● ముక్కా రూపానంద రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర

ఓబులవారిపల్లి, మే 7: కూటమి అభ్యర్థిని గెలిపించి కోడూరు చరిత్రను తిరగరాస్తామని టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్నంపల్లి గ్రామ పంచాయతీలో జబర్దస్త్ సద్దాం బృందంతో కలిసి జోగినేని మణి, మాజీ ఎంపీపీ తమ్మీద తిరుపాల్, జడ్పీటీసీ సభ్యులు లక్ష్మి నరసయ్య, జనసేన నాయకులు మాజీ సర్పంచ్ ఏనుగుల శేషయ్య, ఏనుగుల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ , రాష్ట్రంలో కూటమి పార్టీల గెలుపు అనివార్యం అన్నారు. జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించి పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రాజు, కల్లా చలపతి, మండల మాజీ అధ్యక్షుడు పున్నటి వాసుదేవ రెడ్డి, ముక్కా శిరీష రెడ్డి, అనుమల గుండం చంద్రమోహన్, మండల మాజీ ఉపాధ్యక్షుడు గునిపాటి రాయుడు, గునిపాటి కిరణ్, బొమ్మవరం పిచ్చిరాజు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గడ్డం చెంగల్ రాజు, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, బీజేపీ జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన విజయం ఖాయం

రైల్వేకోడూరు(రూరల్): కోడూరు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం ఖాయమని జబర్దస్త్ సద్దాం తెలిపారు. పట్టణంలోని రంగనాయకులపేట, గాంధీనగర్, సాయిరాం వీధిలో మంగళవారం వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బృందం ప్రచారం చేస్తుంటే పేటీఎం కుక్కలు చాలా మొరుగుతున్నాయన్నారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయన మీద ప్రేమతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైల్వేకోడూరులో అభిమానం చూస్తుంటే కూటమి అభ్యర్థుల విజయం ఖాయమైనట్లు ఉందన్నారు. ప్రతి ఒక్కరు అరవ శ్రీధర్ గాజు గ్లాసు గుర్తుపై, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కమలం ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, వరికూటి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్. టీడీపీ మైనారిటీ నాయకులు పట్టాన్ మౌలా, మస్తాన్ రాష్ట్ర కార్యదర్శి జుబేర్, ఎస్సీ నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంతటి దుర్మార్గం ఎన్నడూ లేదు

ఇటువంటి దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదని సినీ నటుడు పృథ్వీరాజు, జబర్దస్త్ సద్దాం తెలిపారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయాన్ని అడ్డుకునేందుకు కడప నుంచి గూండాలు వెళ్లారన్నారు. ఎంతమంది ఏం చేసినా పవన్ కళ్యాణ్ రెండు లక్షల మెజరిటీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాబోతోందన్నారు. అనంతరంలో పట్టణంలోని రంగ నాయకులపేట, గాంధీనగర్‌లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు: కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం స్థానిక నాయకులు సిరివరం, తిరుణంపల్లె, వెలగచర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సిరివరంలో గాణల శంకరయ్య, సుధాకర్, తిరుణంపల్లిలో బైనబోయిన వెంకటేశ్వర్ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, ఇంద్ర రెడ్డి, సుబ్బరాయుడు, భాస్కర్ నాయుడుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొత్త బాలకృష్ణ, పార్లమెంట్ క్లస్టర్ తెలుగు యువత అధ్యక్షుడు ఎం.రాంప్రసాద్ నాయుడు, పార్లమెంట్ ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఎం.యానాదయ్య, నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి ధనయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ కే. నాగేశ్వర నాయుడు, మాజీ ఇన్‌చార్జ్ పి. రవి కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, జనసేన అధ్యక్షుడు గొబ్బూరు హరి, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పి. సుబ్రహ్మణ్యం, కట్టావారిపల్లి ఎంపీటీసీ కస్తూరి శ్రీనివాసుల నాయుడు, మండల నాయకులు గట్టువారిపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, పి.కృష్ణయ్య, వెంకట రామరాజు, కమతం జయరామయ్య మద్దెల ప్రసాద్, జేసీబీ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపిస్తాం

చిట్వేలి: కూటమిని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, కోడలు రిషిక రెడ్డిలు పిలుపునిచ్చారు మంగళవారం మండల టీడీపీ అధ్యక్షుడు కేకే చౌదరి, మైలపల్లి పంచాయతీ, దేవ మాచుపల్లి పంచాయతీ నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కూటమి నేతలకు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ కమలం గుర్తు అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, గాజు గ్లాసు గుర్తు అభ్యర్థి అరవ శ్రీధర్‌కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి మేనిఫెస్టో అంశాలను గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధికి బాట పట్టించాలంటే కూటమిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలచంద్రారెడ్డి, భీమ్ మహేష్ రెడ్డి, ఆకేపాటి వెంకటరెడ్డి, రాజమోహన్ రెడ్డి, ఆకేపాటి రవీంద్రారెడ్డి, జడపోలు శివ కోటయ్య, రాయపు వెంకటసుబ్బయ్య, రాయపు చంద్రమౌళి, సీనియర్ నాయకులు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, లాయర్ బాలాజీ వెంకటేష్‌రాజు, చోడవరం సురేంద్ర రెడ్డి, మాదాసు నరసింహ, గుత్తి నరసింహ, శివ రాజు, గుండయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, మన్మథ, సుబ్బు, బొంతల నాగేశ్వరరావు, పెంచలయ్య, అద్భుత కుమార్, సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


గాంధీనగర్ ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు పృథ్వీరాజ్

జనసేన జెండా ఎగరేస్తాం

పుల్లంపేట : జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించి రైల్వేకోడూరులో జనసేన జెండా ఎగరేస్తామంటూ దళావాయిపల్లె యూత్ రాజారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని దళావాయిపల్లె, శ్రీరాములమిట్ట, కేతరాజుపల్లె ల్లో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ఇంటింటి ప్రచారం చేశారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు, మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సీనియర్ నాయకులు నందవరం అజయ్ బాబు, పూల కృష్ణమ నాయుడు, లింగుట్ల వెంకటరమణ, వెంకటసుబ్బయ్య, ఈశ్వర్‌నాయుడు, నారాయణ నాయుడు, పద్మాకర్ రెడ్డి, జనసేన నాయకురాలు ఎనమల స్వర్ణ, ప్రసాద్, మహేష్, గండికోట రామకృష్ణయ్య, శ్రీనివాసులు, నూకల పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.


దేవమాచపల్లెలో ప్రచారం చేస్తున్న ముక్కా వరలక్ష్మి, కోడలు రిషికా రెడ్డి


దళవాయి పల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు


తిరుణంపల్లెలో టీడీపీ ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు


నేతలకు స్వాగతం పలుకుతున్న కంద్రవారిపల్లి గ్రామస్తులు

‘ఆశ’ సేవలు విస్తృతం చేయాలి : డీపీఎంవో


ఆశ కార్యకర్తల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎంవో డాక్టర్ రియాజ్‌బేగ్

రాయచోటిటౌన్, మే7: పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తృతం చేయాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డీపీఎంవో) డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు. నెలలో మొదటి మంగళవారం ఆయన ఆశ దినోత్సవం సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశకార్యకర్తల సమావేశాలను డీఎస్ఎంవో డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా డీపీఎంవో మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు తమకు నిర్దేశించిన గృహాలను క్రమం తప్పకుండా సందర్శించాలని, రెఫర్ అవసరమైన వారిని పట్టణ ఆరోగ్య కేంద్రంలోని వైద్యుల దగ్గరకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ప్రతి నెలా సమావేశాలకు హాజరై అజెండా ప్రకారం నిర్వహించే అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తాము అందించే సేవలు ఈ-ఆశ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ నెల అజెండా ప్రకారం శిశువుల్లో, పిల్లల్లో బిడ్డల పెరుగుదల, అభివృద్ధిపై అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి సమన్వయం చేసుకోవాలన్నారు. బాల్య అభివృద్ధి నిర్మాణంలో లోపాలు ఉంటే డీఈఐసీ కేంద్రానికి వైద్యాధికారి ద్వారా రెఫర్ చేయించి సేవలు అందుచుటలో తల్లిదండ్రులకు తోడ్పాటు ఇవ్వాలన్నారు. గర్భిణులను 9వ తేదీ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే పీఎంఎస్ఎంఏ కార్యక్రమానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించాలన్నారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైతే యూఎస్‌జీ స్కాన్స్ చేయించాలని సూచించారు. మాతృశిశు మరణాలు తగ్గించుటకు 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను వాడుకోవాలని తెలిపారు. ఈ యాప్‌లో ప్రతిరోజు లాగిన్ అవ్వాలన్నారు. అర్బన్‌లో వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందేలా కృషి చేయాలన్నారు. డీఎస్‌యంవో డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గుర్తించిన వారికి తప్పక బీసీజీ టీకా వేయించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మాతృకమిటీ, పట్టణ పోషణ, పారిశుధ్య కమిటీ సమావేశాల్లో వడదెబ్బ, వడగాలులు, మాతాశిశు సంరక్షణపై అవగాహనకు హాజరైన తల్లులకు, లబ్ధిదారులకు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, డీపీవో మునీశ్వర్, పీఎంఎంపీవై జిల్లా సమన్వయకర్త విజయ్, హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ, ఆరోగ్య పర్యవేక్షకులు నూర్జహాన్, పర్హాన్, వారు సచివాలయ ఎన్‌యంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీబీ, కుష్ఠు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ


లక్కిరెడ్డిపల్లె పీహెచ్‌సీలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ

గాలివీడు, మే7: టీబీ, కుష్ఠు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ హెచ్చరించారు. మంగళవారం నూలివీడు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి, టీబీ కుష్ఠు బాధితులను గుర్తించాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సదుపాయలను కల్పించడంతోపాటు, మందులను అందజేయాలన్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు మధ్యాహ్నం సమయంలో బయటికి వెళ్లరాదని తెలియజేశారు. వృద్ధులు, పిల్లలకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, వారిపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో లెప్రసీ పారామెడికల్ ఆఫీసర్ రవికుమార్, స్థానిక వైద్యులు స్రవంతి, శంకర్‌నాయక్, సూపర్‌వైజర్లు దేవేంద్రారెడ్డి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


లక్కిరెడ్డిపల్లె: కోనంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ డాక్టర్ శైలజ టీబీ రికార్డులను పరిశీలించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి బుధవారం పరీక్షలు చేయాలని డాక్టర్లకు సూచించారు. గర్భిణులకు ప్రతి నెల రక్త చేసి, చికిత్స అందించాల న్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌పై అవగాహన కల్పించారు. డీఎంఎంఓ రవికుమార్, డాక్టర్లు సిద్దయ్య, రిజ్వాన్ బేగ్, సీహెచ్ ఓ రవీంద్ర ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి

రాయచోటిటౌన్, మే7: 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొననున్న ఉద్యోగులు ఈ నెల 12న వారికి కేటాయించిన నియోజకవర్గ కేంద్రాలకు చేరుకోవటానికి, ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం 13వ తేదీ రాత్రి తిరిగి స్వస్థలాలకు చేరుకోవటానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని యూటీఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్‌లు మంగళవారం ఒక ప్రకటనలో అన్నమయ్య జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్‌ను కోరారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని ఎన్నికల సిబ్బంది కోసం తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రెమ్యూనరేషన్ చెల్లించాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

లక్కిరెడ్డిపల్లె మే7: మండలంలోని కుర్నూతల మర్రిచెట్టు మార్గంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు అయ్యాయి ఒకరి పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించారు. మద్దిరేవుల గ్రామానికి చెందిన తుమ్మల వెంకటరమణ, శ్రీనివాసులు మద్దిరేవుల ఈడిగపల్లె నుంచి ద్విచక్రవాహనంలో లక్కిరెడిపల్లెకు వస్తుండగా జీఎంఆర్ కాలనీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. విషయం గమనించిన స్థానికులు గాయపడిన వారిని 108 సాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తలకు తీవ్ర గాయమైన వెంకటరమణను రిమ్స్‌కు తరలించినట్లు వైద్యులు తెలిపారు.


తీవ్రంగా గాయపడిన వెంకటరమణ

మైనార్టీల సంక్షేమం టీడీపీ లక్ష్యం

● విస్తృతంగా కూటమి నేతల ప్రచారం ● అడుగడుగునా ప్రజలు, మహిళల నీరాజనాలు ● పసుపురంగు పులుముకున్న పెమ్మాడపల్లి


గరుగుపల్లెలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

గాలివీడు, మే7: మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రఫీ, ఫరీద్‌బాషా తెలిపారు. వారు మంగళవారం నూలి వీడు బోరెడ్డిగారిపల్లెలో మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డికి మద్ద తుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మె జార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు కార్యదర్శి వెంకటశివారెడ్డి, నూలివీడు వెంక ట్రమణ, మైనార్టీ నాయకులు హఫీజుల్లా, హఫీజుల్లా నర్సరీ, అమానుల్లా, ఫయాజ్, అకౌంట్ బాషా, రామకృష్ణారెడ్డి, చిట్టి బాషా, చంద్రప్ప, పూలి ఇమాంహుస్సేన్, ఈశ్వర్‌రెడ్డి, అలీ, తోసు, పూల ఇస్మాయిల్, షబ్బీర్, షాకీర్, అనీఫ, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయచోటిటౌన్: టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రచారం సందర్భంగా మండల పరిధిలోని పెమ్మాడపల్లి మంగళవారం పసుపు రంగు పులుముకుంది గ్రామ సర్పంచ్ పల్లపు వాసు, మాజీ సర్పంచ్ ఓర్సు వాసు, రవి శంకర్, మల్‌రెడ్డి, ఆంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పెమ్మాడపల్లి కస్పా, హరిజనవాడ, చిన్నరెడ్డిపల్లె, కొత్తపల్లె, గరుగుపల్లెలో పర్యటించి కూటమి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి వతన్‌నిస్సార్ రాయచోటి మున్సి పాలిటీలోని భట్టువీధిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మండిపల్లి రాంప్రసారెడ్డిని, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉదన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వతన్‌నిస్సార్‌తో పాటు అబ్బవరం గ్రామ మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు, వీరభద్రస్వామి ఆలయ మాజీఛైర్మెన్ ఎద్దు లక్ష్మిప్రసాద్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు నబీస్‌జాన్, మహమ్మద్ అలీ, ఆకుల రమేష్, మైనార్టీ నాయకులు బాబ్జాన్, జునేద్ పాల్గొన్నారు.

రామాపురం: నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే బడుగు, బలహీన నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలవుతాయని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ వడ్డిపల్లె, చీకటివాండ్లపల్లె,క ఉమ్మరపల్లె, ఊటుకూరువాండ్లపల్లె, చింతలవాండ్లపల్లె గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్-6 పథకాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి సైకిల్ గుర్తుకు, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ విజ్ఞప్తి చేశారు. అనంతరం పది కుటుంబాలను టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మద్దిరేవుల రమేశ్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాగ సుబ్బారెడ్డి, ముక్కిరెడ్డి పప్పిరెడ్డి, సహదేవరెడ్డి, పప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, చింతల సుబ్బారెడ్డి, ఇరుగుల రెడ్డి, నెర్సుపల్లి సహదేవరెడ్డి, జయచంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రామాంజు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సంబేపల్లె: రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించి ఓటేసి గెలిపించాలని రాయ చోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మోటకట్ల గ్రామం జానంవాండ్లపల్లెలో ప్రచార రథంపై ర్యాలీ నిర్వహించారు. యువత గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అందించే పథకాలు ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు సైకిల్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యరి రాంప్రసాద్‌రెడ్డి గెలిపించాలని ఆయన సతీమణి హరితమ్మ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం గురిగింజకుంట గ్రామం లో కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సహదేవరెడ్డి, మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, కొండారెడ్డి, చిన్నపరెడ్డి, ప్రేమరెడ్డి, కృష్ణంనాయుడు, పలువురు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: అనంతపురం, గుడ్లవారిపల్లె, వడ్డెపల్లె, ప్యారంపల్లె గ్రామాల్లో రాంప్రసాద్ రెడ్డి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచకపాలనను అంతం చేసి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. అధికారంలోకి రాగానే మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు.


రాయచోటి భట్టువీధిలో ప్రచారం చేస్తున్న వతన్ నిస్సార్


నూలివీడులో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు


హసనాపురంలోగడికోట ద్వారకనాథరెడ్డి ప్రచారం


రాంప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న గురిగింజకుంట నాయకులు

ఎన్‌డీఏతోనే రాష్ట్ర అభివృద్ధి


కూటమి నాయకులను గజమాలతో సన్మానిస్తున్న ప్రజలు

లక్కిరెడ్డిపల్లె మే 7: కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా బీజేపీ కార్యదర్శి గజపతి రాజు అన్నారు. మంగళవారం చౌటపల్లె పంచాయతీలోని రవీంద్ర నగర్ కాలనీలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఉద్యోగులను పట్టి పీడించాడని, ఐదేళ్లలో ఒక్క సారి కూడా 1వ తేదీన జీతాలు వేసిన పాపానపోలేదని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కూటమి గెలవడం కాయమని జగన్ ఇంటికి వెళ్లక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటరామరాజు, కార్యదర్శి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి ఆర్టీసీ బస్టాడులో కంటి వైద్య శిబిరం

రాయచోటిటౌన్, మే7: రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన శ్రీవెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి పైగా ఆర్టీసీ ఉద్యోగులకు, సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడంతో పాటు కొంత మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ దనుంజయ, ఆర్టీసీ సూపర్‌వైజర్‌లు, ఆఫీస్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

రామాపురం, మే7: ఏపీ భూ యజమాన్య చట్టం 2022 రద్దు చేయాలని రామాపురం మండల బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు గంప సుబ్బరాయుడు, రెడ్డిబాబు, రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ చట్టం రద్దు చేయకుంటే రైతులు చాలా మంది తమ భూములను కోల్పోతారని వారు వినతి పత్రంలో తెలిపారు. రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

స్వరాజ్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అల్లూరి...


అల్లూరికి నివాళి అర్పించిన నాయకులు

రైల్వేకోడూరు(రూరల్) మే 7: స్వరాజ్యం కోసం అల్లూరి సీతారామరాజు తన ప్రాణాలను త్యాగం చేశారని క్షత్రియ నాయకులు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు తెలిపారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని టోల్‌గేటు వద్ద ఉన్న విగ్రహానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడుతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట యోధుడుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, తోట శ్రీనివాసులు, క్షత్రియ నాయకులు దాసరిరాజు జయప్రకాష్, నారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాగళం
ఎన్డీఏతో వికసిత ఆంధ్ర - వికసిత భారత్
గౌ॥ ప్రధాన మంత్రి
శ్రీ నరేంద్ర మోదీ గారికి
స్వాగతం
సుస్వాగతం
స్థలం : కలికిరి, అన్నమయ్య జిల్లా
తేది : 08-05-2024, సా॥ 3.00 గం॥కు
శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
రాజంపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి

నియోజకవర్గంలో ప్రచార జోరు



పోలి గ్రామ పంచాయతీలో సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఘనంగా స్వాగతం పలుకుతున్న టీడీపీ నేతలు



రాజంపేట మండలం హత్యరాలలో టీడీపీ నేతలకు కోలాటంతో స్వాగతం పలుకుతున్న మహిళలు



రాజంపేట పట్టణం ఎర్రబల్లిలో టీడీపీ, జనసేన నేతలు ఇంటింటా ప్రచారం



ఓట్లను అభ్యర్థిస్తున్న టీడీపీ నాయకుడు కుప్పాల వెంకటసుబ్బయ్య



బాలసుబ్రమణ్యాంకు ఓటు వేసి బ్యాలెట్ నమూనా ఓటర్లకు చూపిస్తున్న మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్







సుగవాసి బాలసుబ్రమణ్యం, పోలి సుబ్బారెడ్డిలకు ఘన స్వాగతం పలుకుతున్న సీతారాంపేట ప్రజలు, హత్యరాలలో టీడీపీ నేతలకు ఘనంగా స్వాగతం పలుకుతున్న మహిళలు ప్రజలు, వీరబల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రసాద్‌బాబు

- బాలసుబ్రమణ్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- పట్టణంతో పాటు ఆరు మండలాల్లో ప్రచారం

రాజంపేట, మే 7: రాజంపేటలో నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కూటమి నేతలు మంగళవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డితో కలిసి పోలి, హత్యరాల, అప్పారాజుపేట చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, టీడీపీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం బావమరిది మన్నూరు సునీల్, కోవూరు రోహిత్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, తెలుగు మహిళ మాజీ ఉపాధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, టీడీపీ సీనియర్ నాయకులు ప్రతాప్‌రాజు, న్యాయవాది శరత్‌కుమార్‌రాజు, టెక్స్‌మో మల్లికార్జుననాయుడు, తెలుగు మహిళ రాజంపేట ఉపాధ్యక్షురాలు వాణి, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సింగంశెట్టి నరేంద్ర, మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు డీఆర్ఎల్ మణి, రాజంపేట మండల మాజీ ఉపాధ్యక్షుడు నాగా సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు బాపనయ్యనాయుడు, ఊటుకూరు టీడీపీ నాయకులు సుబ్బరాయుడు, చెంగల్‌రాయుడు, చవన శివ, షేక్ షావల్లి, పూల నరసింహులు, సురేష్‌రాజు, వినోద్ వర్మ, టీడీపీ యువనాయకులు పిడికిటి సంతోష్ కుమార్, పోలి సుబ్బారెడ్డి సోదరుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పోలి సుబ్బారెడ్డి, పసుపులేటి రమేష్‌బాబు, విశ్వనాథరెడ్డి, వెలగచర్ల చంద్రారెడ్డి, శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలి సుబ్బారెడ్డి గృహంలో విందు ఏర్పాటు చేశారు.

ఎర్రబల్లిలో టీడీపీ, జనసేన నేతలు ప్రచారం

రాజంపేట పట్టణం ఎర్రబల్లిలో టీడీపీ, జనసేన నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ పసుపులేటిసుధాకర్, మన్నూరుకు చెందిన న్యాయవాది మురళీకృష్ణ, మన్నూరు సీనియర్ టీడీపీ నాయకులు పోకల ప్రభాకర్, బండారు సుబ్బరాయుడు, ఎర్రబల్లి నాయకులు నాగరాజు, న్యాయవాది శేఖర్, నూగల రమేష్, పంతుల లోకేష్, నరసింహ, పబ్బులేటి కిషోర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

సాయినగర్‌లో టీడీపీ నేతల ప్రచారం

రాజంపేట పట్టణంలోని సాయినగర్ ప్రాంతంలో టీడీపీ నాయకులు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు పెద్దఎత్తున మేళతాళాలు వాయిస్తూ, బాణసంచా పేలుస్తూ జై తెలుగు దేశం నినాదాల మధ్య నేతలకు పూలమాలలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బావమరిది మన్నూరు సునీల్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, సింగంశెట్టి నరేంద్ర, వెంకటయ్య, సీనియర్ టీడీపీ నాయకులు సోమలరాజు చంద్రశేఖర్‌రాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు, బీజేపీ నేతలు పట్టుపోగుల ఆదినారాయణ, నరేంద్రకుమార్, నాగరాజు, హరిప్రసాద్, పత్తిపాటి నవీన్, లీగల్ సెల్ అధ్యక్షుడు టి.లక్ష్మీ నారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, మన్నూరుకు చెందిన న్యాయవాది మురళీకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షుడు డి.ఆర్.ఎల్ మణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాపనయ్యనాయుడు, కౌన్సిలర్‌లు శ్వేతారెడ్డి, పసుపులేటి సుధాకర్, సాయినగర్ ప్రాంత నాయకులు ఉదయగిరి ఈశ్వరయ్య, చంగా రావు, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, సుంకర సుధాకర్, నీలి ఈశ్వరయ్య, రమణ, సురేష్, శేఖర్, మహిళా నేత ఉదయగిరి సౌందర్యలహరి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఎద్దల విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సాతుపల్లిలో..

రాజంపేట పట్టణం సాతుపల్లిలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కొల్లు రెడ్డయ్యనాయుడు, బూత్ కన్వీనర్ జడ శివకుమార్, టీడీపీ నాయకులు గునకల చిన్న, జడమధు, కట్టా సునీల్, సరేపల్లి మురళీధర్, దండు తేజ తదితరులు ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. రాజంపేట పట్టణం రామ్‌నగర్‌లో మన్నూరు సునీల్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నూరు డాక్టర్ సుధాకర్, పట్టణ మాజీ అధ్యక్షుడు సంజీవరావు తదితరులు, రాజంపేట పట్టణంలో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పెద్దఎత్తున ప్రచారాలు నిర్వహించారు.

సిద్దవటం: మండలం పాలకొండ్రాయపల్లెలో మంగళవారం తెలుగు యువత అధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామరాజ్యం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు అందరూ సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ నెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలతో వైసీపీ పాలన ముగిసి, టీడీపీ అధికారంలోనికి రావడం ఖాయమన్నారు. ఇప్పటికే వాడవాడలా టీడీపీ గెలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, సైకిల్ గుర్తుపై ఓటేసేందుకు వృద్ధులు వికలాంగులు, మహిళలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలన్నీ ప్రజలకు అందరికీ నచ్చాయని మా ఓటు చంద్రబాబుకు అంటూ ఆనందంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నందలూరు: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆర్టీసీ రీజియన్ మాజీ ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీలో మంగళవారం సాయంత్రం కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం కావాలన్నా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న కూటమితోనే సాధ్యమన్నారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్‌గుర్తుకు పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు గంటా వాసుదేవయ్య, జంగంశెట్టి సుబ్రమణ్యం, చక్రాల రామసుబ్బన్న, ఆదినారాయణ, రత్నం, రవి, చర్చి ఫాదర్, వారి కుటుంబ సభ్యులు, టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం

నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యమని టీడీపీ నాయకులు తోట శివశంకర్ అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లెలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి యువత పాల్గొన్నారు.

సుండుపల్లి: మండలంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంపై చూపిస్తున్న ఆదరాభిమానాలు మరిచిపోలేమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు తెలిపారు. వైసీపీ నేత యర్రప్ప రెడ్డి శరత్‌గిరిరెడ్డి ఆధ్వర్యంలో 200 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. టీడీపీ కండువా వేసి ప్రసాద్‌బాబు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శరత్ గిరిరెడ్డి తదితరులు మాట్లాడుతూ సుగవాసి కుటుంబ గౌరవాన్ని కాపాడటం కోసం వైసీపీ అరాచకాలు చూడలేక, ని ప్రజల మనోభావాలను గౌరవించి టీడీపీలోకి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్‌నాయుడు, రమేష్‌నాయుడు, రామాంజులు, వెంకటరమణ, ప్రతాప్‌రెడ్డి, శివకుమార్‌నాయుడు, ప్రసాద్‌రాజు, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌బాబు నాయుడు, మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రాచరాయుడు, జనసేన నాయకురాలు రెడ్డిరాణి, రామ శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



రాజంపేట పట్టణం సాయినగర్‌లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు

నాగారపమ్మకు పాలకొండ్రాయుడు పూజలు

తన కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని నాగారపమ్మ ఆలయంలో మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు పూజలు చేశారు.

వీరబల్లి: గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధే టీడీపీ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వీరబల్లి పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేశారు. సాయిబాబా ఆలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన బైక్‌ర్యాలీ నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మా అన్నబాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, మండల సీనియర్ నాయకులు తాటి గుట్ల శ్రీధర్‌రెడ్డి, సురేంధర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, వై.శ్రీధర్‌రెడ్డి, వై.సురేంధర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఆంజనేయులురెడ్డి, అమరేశ్వరరాజు, మహేశ్వరరాజు, హరిరాజు, మట్లి సర్పంచ్ నాగార్జునాచారి, సిద్దిరాజు, భాస్కర్‌రాజు, సుధాకర్‌రాజు, చాన్‌బాషా, నాగార్జున పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: పేదలకు న్యాయం జరగాలంటే టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు, బీజేపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేయాలని టీడీపీ యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాచపల్లి, నందనగర్, గొల్లపల్లి, సీతాపురం, చెంచుగారిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం మండలంలో సోమశిల వెనుక జలాల నుంచి చెరువుకు నీరు అందించడంలో విఫలమైందని, తద్వారా తాగునీటి సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం సుగవాసి శ్రీనివాసులుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు, ఆటో బాబయ్య, సుధాకర్‌రాజు, బొబ్బిలి రాయుడు, అడ్వకేటు రామదాసు, గుజ్జల నరసింహారెడ్డి, కరెంటు రమణ, కట్టా నారాయణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు తాడిపత్రి రోడ్డులో రాత్రి ఇసుక ట్రాక్టర్ తరలిపోతున్న దృశ్యం

పెన్నానదిలో ఇసుక ఖాళీ

- అక్రమ రవాణాదారులకు అడ్డూ అదుపు లేదు

జమ్మలమడుగు, మే 7: జమ్మలమడుగులో ఎన్నికల కోడ్ వచ్చినా సార్వత్రిక ఎన్నికలకు ప్రత్యేక బలగాలు, తనిఖీలు ఉన్నప్పటికీ ఇసుక అక్రమ రవాణాదారులపై కన్నెత్తి చూడని అధికారులు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయిదు సంవత్సరాల నుంచి అధికార పార్టీ నేతలకు, కార్యకర్తలు పెన్నానదిలో ఇసుక ఖాళీ అవుతున్నా ఆశ తీరడంలేదని పలువురు వాపోతున్నారు. ఎన్నికల వేళ ఇష్టారాజ్యంగా పెన్నానదిలో రాత్రి సమయంలో ఇసుక తరలిపోతోంది. సంబంధిత అధికారులకు తెలిసినా స్పందించకపోవడంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇక రాత్రి సమయంలో తొమ్మిది గంటల నుంచి తెల్లవారుజాము వరకు పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు చేస్తున్నారా సంబంధిత సిబ్బంది ఉన్నట్లా లేనట్లా అనే సందేహం కలుగుతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ఇసుక అక్రమ రవాణాదారులకు మాత్రం చట్టం చుట్టంగా మారినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి యువకుడు మృతి



మృతి చెందిన సూరజ్‌కుమార్

కమలాపురం రూరల్, మే 7: నగర పంచాయతీ పరిధిలోని స్టేట్‌బ్యాంకు వద్ద పనిచేస్తున్న సూరజ్‌కుమార్ (19) ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి పడి మృతి చెందాడని ఎస్‌ఐ హృషికేశవరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సూరజ్‌కుమార్ అనే యువకుడు మరికొంత మందితో కలిసి కార్పెంటర్ పనుల నిమిత్తం కమలాపురం వచ్చి స్టేట్‌బ్యాంకు వద్ద కార్పెంటరు పనులు చేస్తూ ఉండేవాడు. యువకుడు రాత్రి వేళల్లో తన సహచరులతోకలిసి బ్యాంకుపైన నిద్రించేవాడు. అయితే 6న రాత్రి పై తెలిపిన వ్యక్తి మిగలిన వారితో కలిసి పైన నిద్రించేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఫోనులో మాట్లాడుతూ వాకింగ్ చేస్తూ ఉండేవాడని ఆ తరువాత అతడు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి ఉండవచ్చని తెలిపారు. అయితే యువకుడికి అక్కడక్కడా బలమైన గాయాలవడంతో మృతి చెంది ఉంటాడని ఆయన తెలిపారు.

అదృశ్యం కేసు నమోదు

ముద్దనూరు, మే 7: మండల పరిధి ఉప్పలూరు గ్రామానికి చెందిన గౌకనపల్లె ఉమాపతిరెడ్డి (26)కనబడుట లేదని మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఈ నెల 5న ఇంటి వద్ద నుంచి మోటర్ బైకులో వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారిని విచారించారు. ఆచూకీ తెలియకపోవడంతో అతని తండ్రి వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వడదెబ్బకు వృద్ధురాలు మృతి

గోపవరం, మే 7: గోపవరం మండలం మడకలవారిపల్లె గ్రామ నివాసి అయిన మంచా లక్ష్మమ్మ (73) అనే వృద్ధు రాలు వడదెబ్బ బారిన పడి మంగళవారం మృతి చెందింది. వడదెబ్బకు గురైన లక్ష్మమ్మ ఒక్కసారిగా అస్వస్థతకు లోనై ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. అయినా ప్రయోజనం లేదు. మృతురాలి కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు

కూటమి పార్టీలన్నీ ముస్లిం రిజర్వేషన్‌కు కట్టుబడి వున్నాయి

- మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్

ప్రొద్దుటూరు, మే 7: కూటమిలో పార్టీలన్నీ ముస్లిం రిజర్వేషన్లకు కట్టుబడి వున్నాయని మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం ఇస్లాంపురం వీధిలోని ముక్తియార్ స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 140 సీట్లతో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. ప్రొద్దుటూరులో కూటమి అభ్యర్థులైన వరదరాజులరెడ్డిని, భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని ముస్లిం మైనార్టీలను కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, వీఎస్ ముక్తియార్, మునీర్, జయలింగారెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- 15 గొర్రెలు మృతి.. 10 గొర్రెలకు గాయాలు

సంబేపల్లె, మే 7: మండల పరిధిలోని ఎగువ సోమవరం గ్రామం సమీపంలోని పొలికొండమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసుకున్న గొర్రెల దొడ్డిపై మంగళవారం కుక్కలు దాడి చేయడంతో గుది సుధాకర్‌కు చెందిన 15 గొర్రెలు మృతి చెందగా, 10 గొర్రెలకు గాయాలయ్యాయి. ఒక జత గొర్రెలు రూ.20 వేల నుంచి 25 వేలు విలువ చేస్తాయని, ఈ దాడిలో సుమారు రూ.లక్షా 50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. ఈ విషయాన్ని పశువైద్యాధికారి రెడ్డిధ్యానకు తెలియజేసినట్లు వివరించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



కుక్కల దాడిలో గాయపడ్డ గొర్రెలను చూపుతున్న రైతులు

కుక్క తెచ్చిన తంటా.. 11మందిపై కేసు నమోదు

నిమ్మనపల్లి, మే 7: కుక్క తెచ్చిన తంటతో 11మందిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతి సోమానపల్లికు చెందిన మల్లీశ్వరి తన బందుమైన హర్షను అదే గ్రామానికి చెందిన గోపి పెంపుడు కుక్క కరవడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొన్నారు. దీంతో మల్లీశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు గోపి, రమణమ్మ, వేణు, బాలు, కార్తిక్, శాంతిలపై, గోపి ఇచ్చిన పిర్యాదు మేరకు రెడ్డెప్ప మల్లీశ్వరి, గంగాధర, మంగమ్మ, గౌతమిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు


నిమ్మనపల్లి, మే 7: తీసుకొన్న డబ్బు చెల్లించనందకు ఓవ్యక్తిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి గాయపరడంతో కేసు నమోదు చేసినట్లు మంగళవారం హెడ్ కానిస్టేబుల్ రమేష్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొండయ్యగారిపల్లి పంచాయతి వెంకోజిగారిపల్లి చెందిన బడికాయలపల్లి రవికుమార్, రెడ్డివారిపల్లి పంచాయతి చలిమామిడి దళితవాడకు చెందిన రామచంద్ర దగ్గర రూ.10లు అప్పుగా తీపుకొన్నాడు దీంతో సోమవారం మదనపల్లికి ఆటోలో వెళుతుండగా అతని ఆటోను ఆపి మొత్తం బాకీ చెల్లించాలని రామచంద్ర, అతని కుమారుడు గౌతమ్, అతని మామ చంద్ర ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయ పర్చారన్నారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వ్యక్తి మృతికి కారణమైన నిందితులపై కేసు నమోదు

మదనపల్లె అర్బన్, మే 7: మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె, చౌడేశ్వరినగర్‌లోని ఎరుకులరెడ్డి నివాసంలో చేనేత కార్మికుడు అశోక్‌బాబు(34) మృతికి కారకులైన నిందుతులపై కేసు నమోదు చేసినట్లు మదనపల్లె వన్‌టౌన్ ఏఎస్‌ఐ సుబ్రమణ్యం తెలిపారు. పోలీసుల కథనం మేరకు మగ్గాల ఇంటి యాజమాని ఎరుకులరెడ్డి ఇంటిల్లో చేనేత కార్మికుడుగా పనిచేస్తూ అశోక్‌బాబు తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని అను మానంతో గత నెల 30న ఎరుకులరెడ్డి, చలపతి, రాజేష్, సుభద్రలు ఇంటికి పిలిచి అతన్ని కొట్టడం జరిగింది. అంతటితో ఉండకుండా మరుసటి రోజు మళ్లి అశోక్‌బాబును ఇంటికి పిలిచి ఆ నలుగురు నీఅంతకు నీవే చనిపో, లేకపోతే మేము కలిసి నిన్ను చంపేస్తామని చెప్పడంతో మనస్తాపం చెందిన అతను అనపగుట్టలోని తన బంధువులు ఇంటికి వెళ్లి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఇక్కడ డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో చికిత్స పొందుతూ మంగళవారం అశోక్‌బాబు మృతి చెందినట్లు తెలిపారు. అశోక్‌బాబు నాన్న ఫిర్యాదు మేరకు నిందితులైన ఎరుకులరెడ్డి, చలపతి, రాజేష్, సుభద్రపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

గాలివానతో అపార నష్టం

● నేలకొరిగిన 18 కరెంటు స్తంభాలు, 3 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు ● దెబ్బతిన్న అరటి, తమలపాకుతోటలు



తంబళ్లపల్లె, మదనపల్లెలో గాలివానకు కిందపడిన విద్యుత్ స్తంభాలు



తంబళ్లపల్లెలో గాలివానకు దెబ్బతిన్న అరటితోట

తంబళ్లపల్లె, మే 7: తంబళ్లపల్లె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం గాలివాన బీభత్సానికి అపార నష్టం సంభవించింది. తంబళ్లపల్లెలో అరటి, తమలపాకు తదితర పంటలు దెబ్బతినగా..చెట్లు విరిగి పడి 18 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఆరు గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంగళవారం మధ్యాహ్నానికి పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. గాలివాన ప్రభావానికి ఆరు 11 కేవీ, 12 ఎల్‌టి కరెంటు స్తంభాలు నెలకొరగ్గా, మూడు వ్యవసాయ ట్రాన్స్‌పార్మర్లు దెబ్బతిన్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శేషుకుమార్ తెలిపారు. దీంతో అంచనా ప్రకారం సుమారు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లింటుందని ఏఈ తెలిపారు. తంబళ్లపల్లెకు చెందిన రైతు ఆకులరెడ్డప్ప ఒక ఎకరాలో సాగు చేసిన అరటితోట ప్రస్తుతం కోత దశలో ఉండగా గాలివాన ధాటికి అరటి చెట్లు విరిగిపోయి పంట మొత్తం దెబ్బతిందని సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా బోడికిందపల్లెకు చెందిన దామోదర్‌రెడ్డి రేకుల షెడ్డు దెబ్బతినడంతో అందులో నిల్వ చేసిన సుమారు వంద బస్తాలు వేరుశనక్కాయలు వర్షానికి తడిచిపోయినట్లు రైతు తెలిపాడు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గాలివానతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మదనపల్లె టౌన్, మే 7: మదనపల్లె పట్టణంతో పాటు, మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షంతో పాటు వీచిన గాలులకు పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడి స్తంభాలు నేలవాలాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మదనపల్లె పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలోని చెట్టు గాలి బీభత్సానికి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడి రెండు విద్యుత్ స్తంభాలు విరిగి నేలకూలాయి. ఆ సమయంలో అక్కడ రోగులు, ప్రజలు ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అర్ధరాత్రి నుంచి ప్రభుత్వాస్పత్రిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మంగళవారం ఉదయం ఆస్పత్రిలోని విద్యుత్ సిబ్బంది మేల్ వార్డు, పేవార్డు, బ్లడ్‌బ్యాంకు, ఫిమేల్ వార్డులకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. కానీ అత్యవసర విభాగం, ల్యాబ్‌లు, ఎక్సేరే విభాగం, అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో సాయం త్రం వరకు విద్యుత్ సరఫరా లేదు. ఎట్టకేలకు ఆస్పత్రి అధికారులు స్థానిక ట్రాన్స్‌కో అధికారులకు లేఖ రాయడంతో ట్రాన్స్‌కో సిబ్బంది వచ్చి విరిగిపోయిన రెండు విద్యుత్ స్తంభాలను తొలగించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. కాగా రెండు గంటల పాటు కురిసిన వర్షంతో పలుచోట్ల వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలను ముంచేసాయి. స్థానిక సీటీఎం రోడ్డులోని ఎస్టేట్ వద్ద మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు కాలువలో వెళ్లలేక పక్కనే ఉన్న అండర్‌గ్రౌండ్ దుకాణాల్లోకి వెళ్లి నష్టం వాటిల్లింది. ఎస్టేట్ ప్రాంతంలో ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో పది దుకాణాలు అండర్‌గ్రౌండ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో పైతట్టు ప్రాంతం నుంచి వర్షపు నీరు కాలువలో వెళ్లలేక పక్కనే అండర్‌గ్రౌండ్ దుకాణాల్లోకి వెళ్లి నిండిపోయాయి. దీంతో దుకాణాల నిర్వాహకులు మోటార్ పెట్టి దుకాణాల్లో నిలిచిపోయిన నీటిని బయటకు కొడుతున్నారు. దీంతో దుకాణదారులకు భారీగా నష్టం వాటిల్లిందని తెలుస్తోంది.

జాబ్‌మేళాకు 46 మంది ఎంపిక

తంబళ్లపల్లె, మే 7: నిరుద్యోగ యువతీయువకులకు నిర్వహించిన జాబ్ మేళాలో 46 మందిని ఎంపిక చేసుకున్నట్లు .టీవో శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఐటీఐలో.. ఐటీఐ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు వివిధ ప్రాంతాల నుంచి 55 మంది హాజరవ్వగా పలు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 46 మందిని ఎంపిక చేసుకున్నట్లు టీవో తెలిపారు. ఆమ్‌ఫినోల్ కంపెనీకి 22మంది, గ్రీన్‌టెక్ కంపెనీకి 5 మంది, ముసాసిహి కంపెనీకి 7 మంది, రెడియంట్ కంపెనీకి 12 మంది ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐటీ ఇన్‌స్ట్రక్టర్లు సురేంద్ర, రమణ, అశోక్, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

మూడో రోజు 188 పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు పోలింగ్



సబ్‌కలెక్టరేట్‌లో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో వేచివున్న ఉద్యోగులు

మదనపల్లె టౌన్, మే 7: మదనపల్లె అసెంబ్లీ, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో మూడో రోజున 188 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 443 మిగిలిన ఓట్లకు గాను 188 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 3050 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల విధులు కేటాయించగా తొలిరోజున 1906 మంది, రెండో రోజున 721 మంది ఓటుహక్కు వినియోగించకున్నారు.



పీలేరు తహసీల్దారు కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ వద్ద ఉద్యోగుల సందడి

పీలేరులో: పీలేరులో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియలో మూడవరోజైన మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. తొలి రెండు రోజులు ఓటు హక్కు వినియోగించుకోని 203 మందిలో మంగళవారం 147 మంది ఓటు వేశారు. దీంతో ఆది, సోమ, మంగళవారాల్లో మొత్తం 2507 మందికిగాను 2451(97.77 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంకా 56 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సింది ఉన్నదని, వారికి బుధవారం ఆఖరు అవకాశ మని నియోజకవర్గ ఆర్‌వో ఫర్మాన్ అహ్మద్ తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలలోపు వారు తహసీల్దారు కార్యాలయంలో ఓటు వేయవచ్చన్నారు.

తంబళ్లపల్లెలో: తంబళ్లపల్లె నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మూడో రోజైన మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించగా మూడో రోజు 37 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. కాగా, నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1659 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా మొదటి రోజున 998మంది, రెండో రోజున 498 మంది, మూడో రోజున 37 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

సూపర్‌సిక్స్ పథకాలతోనే అభివృద్ధి

నిమ్మనపల్లి, మే 7: సూపర్‌సిక్స్ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమని రాజంపేట అధికార ప్రతినిధి ఆర్వే వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం సామకోటవారి పంచాయతి ఉమ్మడి కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిలను గెలిపించాలని ప్రచారం చేశారు. టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రలజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డెప్పరెడ్డి, బీసీ అధికార ప్రతినిధి లక్ష్మన్న, సర్పంచ్ రెడ్డెప్ప, మాజీ ఎంపీపీ రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు రాజన్న, రమణ, మల్లప్ప, మహమ్మద్‌రఫి, శ్రీరాములు, మల్లికార్జున, పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల సంక్షేమం

గుర్రంకొండ, మే 7:తెలుగుదేశం పార్టీ హయాంలోనే మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని గుర్రంకొండ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని గుర్రంకొండ, చెర్లోపల్లె, తరిగొండ, టి.రాచపల్లె, మర్రిపాడు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.


కూటమి సభను విజయవంతం చేయాలి

కలికిరి, మే 7: ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో బుధవారం జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పీలేరు టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ కోరారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అరుదుగా లభించిన ప్రధాని సభ విజవంతానికి బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని కోరారు. నిర్ణీత సమయానికే సభ మొదలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో పీలేరు బీజేపీ ఇన్‌చార్జ్ పొత్తూరి శ్రీకాంత్, ప్రధాని సభ కో ఇన్‌చార్జ్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను పూర్తి చేయండి

కలకడ, మే 7:గ్రామాల వారీగా గర్భిణీ, బాలింతల వివరాలను సకాలంలో పూర్తి చేయాలని డాక్టర్ కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్ ఉన్నవారికి ఈ నెల 16న బీసీజీ వ్యాక్సిన్ వేయాలన్నారు.

కిశోర్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక



కూటమి అభ్యర్థి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

గుర్రంకొండ, మే 7:గుర్రంకొండ మండలం చెర్లోపల్లెకు చెందిన పలువురు వైసీపీ నాయకులు సోమవారం రాత్రి టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ టీడీపీ కండు వాలను కప్పి పార్టీ లో చేర్చుకున్నా రు. పార్టీలో చేరిన వారిలో బీదం బాబు, నరసింహులు, సుబ్బారెడ్డి, శివకుమార్, నరేంద్ర, వెంకటేష్, సుబ్బరాయుడు, రమేష్, రెడ్డెప్ప, రెడ్డిబాష, మల్లి, వెంకటరమణ, ఆంజినేయులు, చిన్నఆంజి, సైషావలి, ఆనంద్‌తోపాటు 20 కుటుంబాలు చేరారు. వారందరికీ టీడీపీ గెలుపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రసాద్‌నాయుడు, చలమారెడ్డి పాల్గొన్నారు.


కూటమి గెలుపుతో జనరంజక పాలన



ప్రజలకు పథకాలను వివరిస్తున్న పొత్తూరి ప్రభాకర్‌నాయుడు

కలకడ, మే 7:రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి గెలుపు తో జనరంజక పాలన రానున్నదని మండల టీడీపీ అధ్యక్షుడు పొత్తూరి ప్రభాకర్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నాయకులతో కలిసి దేవళపల్లె పంచాయతీలో ఇంటింట కరపత్రా లను అందజేసి సూపర్ సిక్స్ పథ కాలను వివరించారు. రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమా ర్‌రెడ్డి, పీలేరు టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బట్ట మల్లికార్జుననాయుడు, ఉమాపతినాయుడు, శ్రీనివాసులు, అమరనాథ్‌నాయుడు, సురేష్‌నాయుడు, ఎల్లయ్య, సంపత్, మల్లికార్జుననాయుడు, వెంకట్రాదినాయుడు, నాగభూషణ, ఆనంద్, మణిభూషణ్‌లు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన జోరుగా ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

పెద్దతిప్పసముద్రం మే 7 : పీటీఎం మండలంలోని రంగసముద్రం, అంకిరెడ్డిపల్లె, మల్లెల గ్రామాల్లో తంబళ్లపల్లె నియోజ కవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు జోరుగా ప్రచారం చేపట్టారు. తంబళ్లపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి పల్లె జయచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిల గెలుపు కోసం పల్లెల్లో కూటమి నాయకులు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజక వర్గంలో నియంత పాలన పోవాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాల్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఆదుకుం టార న్నారు. రైతులకు పెట్టుబడి నిధి కింద ఏడాదికి రూ. 20వేలు, మహిళలకు 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు నెలకు 1500 ఇంకా పలు సంక్షేమ పథకాలను ప్రజలకుఅందిస్తారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలి



వాల్మీకిపురంలో రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు


వాల్మీకిపురం, మే 7:ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్)ను తక్షణం రద్దు చేయాల్సిందేనని వాల్మీకిపురం మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లోని పలు ప్రతిపాదనలు దుష్పరిణామాలతో రాష్ట్ర రైతాంగం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. చట్టంలోని ప్రతిపాదనలను పరిశీలిస్తే భూములు, భవనాలు, ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టమని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీలేరు పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్‌బాషా, నాయకులు రాజేంద్రాచారి, పీవీ నారాయణ, కోసూరి చంద్రమౌళి, కువైట్ సయ్యద్‌బాషా, జాఫర్, బొక్కసం బ్రదర్స్, ఎండీ యూసుఫ్, కేకే నాయుడు, డిష్ బ్రదర్స్, ఈశ్వర, అస్లాం, రమణ, గోవిందు, ఆదినారాయణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేసిన టీడీపీ నాయకులు, రైతులు

పెద్దమండ్యంలో: ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2022) రద్దు చేయాలని మంగళవారం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు డిమాండ్ చేశారు. ఆమేరకు పెద్దమండ్యం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల రైతులు పలు ఇక్కట్లు పడుతున్నారని ఆరోపించారు. వారసత్వం సక్రమించే ఆస్తులకు వారసులు తీవ్ర ఇబ్బం దులు పడాల్సి వస్తోందని వారు తెలిపారు. ఈ చట్టం వెంటనే రద్దుకు రైతుల ఇచ్చిన వినతి పత్రాలను ప్రభుత్వానికి నివేదిక పంపాలని రైతు నాయకులు కోరారు. రాష్ట్ర టీడీపీ శాఖ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేసినట్లు విశ్వనాథరెడ్డి, గంగాధర, నాగేశ్వరరెడ్డి, సీతాపతిరెడ్డి, రఘునాథరెడ్డి, సోమశేఖరరెడ్డి, మహేశ్వర, పవన్‌కుమార్ వెల్లడించారు.

కురుబ కులస్థుల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం, షాజహాన్‌బాషా

మదనపల్లె అర్బన్, మే 7: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే కురుబల కులస్థుల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తానని మదనపల్లె అసెంబ్లీ కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీరామకళ్యాణ మండపంలో కురుబ సంఘం నేత బిల్లే రెడ్డిప్రసాద్, మేస్త్రీ చంద్ర ఆధ్వర్యంలో కురబకులస్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన షాజహాన్‌బాషా మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కురుబల సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కురుబల కోసం ప్రత్యేక చట్టం, సబ్‌ప్లాన్, 50 ఏళ్ల నిండినవారికి ఫించన్, తదితర పథకాలను అమలు చేయడానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై తనను, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డిని కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. .రామసముద్రం మండలం, భవనశానికురవపల్లె గ్రామంలో ఆలయ నిర్మాణం కోసం మేస్త్రీచంద్ర రూ. 21,116 విరాళంగా నగదును గ్రామస్థులకు రాటకొండబాబురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా చేతులమీదుగా అందజేశారు. అందరూ కురుబ సంఘం నేతలు టీడీపీ మద్దతు పలికి షాజహాన్‌బాషాను అధిక మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. కాగా తొలుత పూలమాల, దుశ్శాలువతో సత్కరించి గొర్రెపిల్లను బహూకరించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాంచినబాబు, టీడీపీ మైనార్టీ నేత ఎస్‌ఏ మస్తాన్, ఎంపీటీసీ బిల్లేహారతి, మాజీ సర్పంచ్‌లు ఆర్కేశీన, తవళం రాజన్న, రెడ్డెప్ప, వీకోట నాగభూషణం, మాజీ కౌన్సిలర్లు కప్పలవెంకటరమణ, కప్పలరాజన్న, బీజేపీ నాయకుడు భువనేశ్వర్ సత్య, కురుబసంఘం నాయకులు మేజారీ మురళిధర్, అశోక్, వేణుగోపాల్, మేస్త్రీచంద్ర, చలా, రామిరెడ్డి, సదాశివ, తరిగొండ సురేంద్ర, రామిరెడ్డిగారిపల్లె వేణుగోపాల్, కృష్ణ పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల రాజ్యాధికారం కోసం పోరాటం



మాట్లాడుతున్న బీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్

మదనపల్లె అర్బన్, మే 5:బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో తాము పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నామని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెంరాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం బీసీ నాయకులతో ప్రెస్ క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ఎన్నికల మాదిరిగానే చూడాలని ఎలాంటి రాగద్వేశాలకు తావివ్వకూడదని ఆయన కోరారు. ప్రజలు కుల, మతాలకు అతీతంగా స్నేహభావంతో దేశ సమగ్రతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామలింగ, చిన్నరెడ్డెప్ప, మేకల చంద్ర, రెడ్డెప్ప, ఆర్కే రామకృష్ణ, నాగేంద్రకుమార్, మణి, చంద్రయ్య, వెంకటరమణ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని బహిరంగ సభతో వాహనాల దారి మళ్లింపు

కలికిరి, మే 7: కలికిరి సమీపంలోని నగరిపల్లె వద్ద బుధవారం జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ దృష్ట్యా పలు మార్గాల్లో వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. కలికిరి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలన్నింటినీ ఇతర మార్గాల వెంట వెళ్లాల్సిందిగా సూచించారు. మదనపల్లె నుంచి పీలేరు మీదుగా తిరుపతికి వెళ్లే వాహనాలు వాయల్పాడు, గుర్రంకొండ, కలకడ, పీలేరు మీదుగా తిరుపతి వెళ్లాలని అదే విధంగా తిరుపతి నుంచి మదనపల్లెకు వెళ్లే వాహనాలు పీలేరు, కలకడ, గుర్రంకొండ, వాయాల్పాడు మీదుగా మదనపల్లె వెళ్లాలని చెప్పారు. కలకడ నుంచి కలికిరి వైపు వెళ్లే వాహనాలు మేడికుర్తి క్రాస్ నుంచి వాయల్పాడుకు వెళ్లి అక్కడి నుంచి కలికిరి రావలిసి ఉంటుందన్నారు. సోమల వైపు నుంచి కలకడ వెళ్లే వాహనాలు కూడా కలికిరి, వాయల్పాడు, మేడికుర్తి క్రాస్ మీదుగా కలకడ వెళ్లాల్సి వుంటుందన్నారు. ఇక ప్రధాని సభకు రానున్న వారు.. కలకడ నుంచి వచ్చే వాహనాలు పాలెం కురవపల్లె వద్ద ఏర్పాటు చేసిన స్థలంలో, పీలేరు, సదుం, సోమల వైపు నుంచి సభకు వచ్చే వాహనాలు పత్తేగడ (నగరిపల్లె) క్రాస్ నుంచి బాలయ్యకుంటవడ్డెపల్లె వద్ద కేటాయించిన స్థలంలో, ఒంటిల్లు మీదుగా కేవీ పల్లె నుంచి వచ్చే వాహనాలు మహల్ క్రాస్, తిమ్మాపురం క్రాస్, ఈతమానువడ్డెపల్లె, గ్యారంపల్లె క్రాస్ నుంచి వచ్చే వాహనాలు బాలయ్యకుంటవడ్డెపల్లె వద్దనే పార్కింగ్ చేయాలని పేర్కొన్నారు.

ప్రధాని సభలోకి నీళ్ళ సీసాల అనుమతి లేదు

ప్రధాన మంత్రి బహిరంగ సభ లోపలికి నీళ్ళ సీసాలు, నీళ్ళ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లకు అనుమతి లేదని నిర్వాహకులు ప్రకటించారు. అయితే సభా ప్రాంగణంలో నీళ్ళ క్యాన్లను, గ్లాసులను అందుబాటులో వుంచుతున్నామని, ఎన్డీయే వలంటీర్లు సభికులకు అవసరమైన తాగు నీటిని అందజేస్తారని పేర్కొన్నారు.

ఆదరించండి.. తంబళ్లపల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తా



ములకలచెరువు వేపూరికోటలో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి

ములకలచెరువు/తంబళ్లపల్లె,మే 6: ఒక్క అవకాశమిచ్చి ఎన్నికల్లో ఆదరించండి....తంబళ్లపల్లె నియోజకవ ర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తానని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేపూరికోట, పెద్దపాళ్యం గ్రామ పంచాయతీలలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తంబబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఉత్తమ నియోజ కవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. తనతో పాటు రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రచార సమన్వ యకర్త సీడు మల్లికార్జుననాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, నాయకులు మూగి రవిచంద్ర, భాస్కర్‌రెడ్డి, రమణమూర్తి, రెడ్డెప్ప, ఆదెప్ప, శ్రీనివాసులు, రామచంద్ర పాల్గొన్నారు. విజయ సంకల్పయాత్రలో బాగంగా మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కన్నెమడుగు, ఎద్దుల వారిపల్లె పంచాయతీలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేయబోయే పథకాలతో పాటు వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను వివరించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ...ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుకు ఓటేసి ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపి సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సీడ్ మల్లికార్జున, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, గ్రామాధ్యక్షుడు సురేంద్ర, రేపనబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేరిశీన, తెలుగు యువత నరసింహులు, సోముశేఖర్, సిద్దారెడ్డి, భూమిరెడ్డి, వేమారెడ్డి, రెడ్డప్పనాయుడు, బీఎం రెడ్డప్ప, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, వీరాంజినేయులు, బీజేపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.


ప్రజాగళం
ఎన్డీఏతో వికసిత ఆంధ్ర - వికసిత భారత్
గౌ॥ ప్రధాన మంత్రి
శ్రీ నరేంద్ర మోదీ గారికి
స్వాగతం
సుస్వాగతం
స్థలం : కలికిరి, అన్నమయ్య జిల్లా
తేది : 08-05-2024, సా॥ 3.00 గం॥కు
శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
రాజంపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి